THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS

అంధ్రగ్రంథమాల పుస్తకములు

పండిత రాజ్య చరిత్ర—పా పోమవాధక	5—0—0
శ్రీ మహాబుషి విశుంటత యోగశాస్త్రము కా సూర్యనారాయణయోగిని } Old copy	5—0—0
గాంధిగారి ఆత్మకథ 1 వ భాగము	5—0—0
,, 2 వ భాగము	5—0—0

ఆంధ్రపత్రిక

31/8/67

టామ్‌సాయర్ (పిల్లల నవల)	2—0—0
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో (మొదటి భాగం)	8—8—0
,, ,, (రెండవ భాగం)	8—8—0

పాకింగు పోస్టేజి ప్రత్యేకము

(రైల్వే పార్శలుగా పంపవలసినచో దగ్గర రైల్వేస్టేషన్ తెలుపవలయును)

మానేజరు, ఆంధ్రగ్రంథమాల

7, తంబుచెట్టి వీధి — జి టి మద్రాసు

Regd No M, 5745 సంపుటం 38 సంచిక 333

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

ఆదివారం 9-3-1952 వెల 2 అణాలు హాలి 0-2-4

కడపజిల్లాలో క్షామపరిస్థితుల వైపరీత్యం

క్షుద్బాధ నివారణకు కన్నబిడ్డలను విక్రయిస్తున్న తల్లుల విషాదగాథ

సత్వర సహాయానికై ప్రజాప్రముఖుల విజ్ఞప్తి: రివిన్యూ బోర్డు సభ్యుని సమాధానం

(స్వకీయ విలేఖరి)

కడప, మార్చి 8 కడపజిల్లా రాజంపేట రాయచోటి తాలూకాలలో, కాయకష్టంచేసి బ్రతుకగల హిందూముస్లిం కూలీలు, చేయడానికి పనిదొరకక భిక్షుకవృత్తి నవలంబించాని, క్షుద్బాధనివారణకు కన్నబిడ్డలను 5, 10 రూ లకు అమ్మజూపుతున్నారని, రిజిస్టర్డు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు ఫయ్యాజ్ రహమాన్‌గారు తెలుపుతున్నారు

రాజంపేటకు చెందిన ఒక హిందూ యువతి పేలికలతో పేగులుతూ, ఏదైనా తినను పోషించడానికి ఒప్పుకొనెడి వెలకు, తిన అయిదేండ్లు కుమారైను అమ్మివేస్తానని చెప్పింది ఆమె భర్త ముదులి అయిన కారణంగా పని యేదైనా దొరికినప్పటికీ చెయుటకు శక్తి ఉడిగినందున, మీ కులస్థుల దగ్గరకు వెళ్ళి బ్రతుకమని ఆమెకు చెప్పితాను, ఆకటిచిచ్చుకు ఆహుతియై పోవడానికి సిద్ధపడ్డాడు

పని చేసుకొని బ్రతికేనిమిత్తం కడపకు వలసవచ్చిన యిద్దరు ముస్లిం కూలీలు, 10 రూ లకు తమ బిడ్డలను అమ్మజూపారు" అని సయ్యద్ రహమాన్‌గారు తెలుపుతున్నారు గంజి కేంద్రాలను విరివిగా పెట్టి పసిపాపం లేకుండా, తుదాద్రులకుగంజిపోయించాలని, యీయన అర్థిస్తున్నారు

కాయచోటిలో 88 చౌకధాన్యపు దుకాణాలు, 80 గంజికేంద్రాలు, రాజంపేటలో 82 చౌకధాన్యం దుకాణాలు 17 గంజికేంద్రాలున్నాయి రాజంపేటలో మరో 18 గంజికేంద్రాలను పెట్టుటకు ఆలోచనలు ఉన్నవి

సత్వర సహాయానికై అభ్యర్థన

ఈ జిల్లాకలెక్టరు కీ విశ్వేశ్వరానంద మూర్తిగారు, నిన్న కోర్టు రూములో యేర్పాటు చేసిన అధికారప్రముఖుల సమావేశంలో జిల్లా క్షామ పరిస్థితులను గురించి, కూలంకషంగా, నిర్మొగమాటంగా చర్చ జరిగింది

రెవిన్యూబోర్డు సభ్యుడు క్షామనివారణశాఖ మీమవరు అయిన ఎ, యస్ కుద్వాగారితో సమావేశమునకు వచ్చిన ప్రముఖులు తమతమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించి సత్వర సహాయాపేక్షకతను వక్కాణించారు కుద్వాగారు పంటలు నష్టపోయిన, రాయలసీమ డివిజనుకు క్షామ పరిస్థితులను గూడా సమావేశానికి వచ్చారు నూతి సంగా రాష్ట్రశాసన సభకు, యూనియన్ పార్లమెంటుకు యెన్నికైనవారు ప్రత్యేకాహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు

రివిన్యూబోర్డు సభ్యుడు యస్ కుద్వాగారు క్షామపరిస్థితులపై చర్చ ప్రారంభిస్తూ అనధికారప్రముఖులు, తమతమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు

రాష్ట్ర శాసనసభ సభ్యుడు విశ్వేశ్వరానందంగారు మాట్లాడుతూ, జిల్లా అంతటివలెనే, తన తాలూకాలోనూ విపరీత క్షామపరిస్థితి లేర్పడినదని, యింతమాత్రమూ ఆలస్యంలేకుండా, ప్రభుత్వం, జిల్లాఅంతటినీ క్షామప్రాంతంగా ప్రకటించాలని కోరారు తాత్కాలికంగాను, శాశ్వతంగాను, కరవుబాధను నివారించుటకుగాను సంకల్పింపబడిన లోయర్ పగిలేరు ప్రాజెక్టు మట్టిపనిని వాయిదా వేయడం లేదా విరమించడం జరిగినందుకు సిద్ధపడటం బజ్జేలుతాలూకాల ప్రజలు తీవ్ర ఆశాభంగం పొందారనిగూడా చిదానందంగారు అన్నారు

యిక కుద్వాగారు సమాధానం చెబుతూ కరువు బాధితులకు, కరువు నివారణచట్టంలో పేర్కొన్న దానికంటె, ప్రభుత్వం ఎక్కువకూలీలు యిస్తు పనియపడుతుంటేను, కరువు నివారణ చట్టంలోని కార్యక్రమాన్ని యింతమించు పూర్తిగా అమలుజరుపుతుంటేనూ, జిల్లాను యాపత్తు కరువు ప్రాంతంగా ప్రకటించాలని యింకా కోరుతుండడం తన కర్థం కాకుండా ఉన్నదని అన్నారు మరుకూలీకి రోజుకు 1-0-0, ఆడకూలీకి రోజుకు 0-14-0 యీ ప్రాంతాలలో యిస్తున్నారని, యీ కూలి చాలినంతగానే ఉన్నదనిగూడా కుద్వా అన్నారు

లోయర్ పగిలేరుప్రాజెక్టు విషయం ప్రస్తావిస్తూ "ఈ ప్రాజెక్టు స్కీమును అమలుజరుపుటకు, యిందుకయ్యే వ్యయంపూర్తి గ్రాంటుగా రాష్ట్ర ప్రభుత్వం పొందాలంటే, ముందుగా కేంద్రప్రభుత్వ అనుమతి తీసుకోవలసి ఉంటుంది" అని వెల్లడించారు స్థానిక సంఘాలు గట్టిగా కావాలని కోరినట్లయితే, పగిలేరుప్రాజెక్టు పునర్విచారణకు ప్రతిపాదనలు తయారుచేసి పంపవలసిందిగా కలెక్టరుగారిని కోరారు

పోరూరు - వంకమడక ఇరిగేషన్ ప్రాజెక్టునుగూడా నిర్మించాలని చిదానందంగారు సూచించారు

ఇప్పటికున్న రోడ్లకు కంకరవేసి బందోబస్తుగా తయారు చేయించాలని జిల్లాలోగల అధ్యక్షులు పుల్లారెడ్డిగారు కోప్పాడి 20 యేండ్లక్రితం పెన్నానదినుంచి గండికోటదాకా తవ్విన ఊటకాల్వ శిథిలస్థితులు లేక పాడైపోయిందని, దానిని యిప్పుడు బాగుచేయించాలని, యీ కాల్వక్రింద జమ్ములమడుగు తాలూకా పొలాలు, గూడూరుచెర్లు, అంబావరం, కొండాపురం గ్రామాలలో వెయ్యి ఎకరాలు పారు కాగలదని పుల్లారెడ్డిగారు తెలియజేశారు దత్తాపురం ఎర్రగుడి పదీకాల్వ, చిత్రావతినుండి రేపలె చెరువునీటిని సప్లయిచేసే కాల్వ వల్ల చెర్వుపల్లె వద్దఉన్న వంకలాను మొదలగు ఇరిగేషన్ పనులు చేయించాలని గూడా కోరారు

కె బలసారాయణరెడ్డి, ఎంఎల్ ఎ గారి సూచనకు కుద్వాగారు ఒగులు చెబుతూ, గండికోట ఇరిగేషన్ ప్రాజెక్టు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టులో యిమిడి ఉండడంచేతి, దానిని విడిగా ప్రారంభించుటకు వీల్లేకుండా ఉన్నదని అన్నారు కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించాలని ఆలోచించేముందు, యిప్పటివరకు ఎన్ని స్కీములు పూరి అయినవి, ఎన్ని అవుతున్నవి, తెలియచేయాలని యిరంగారెడ్డి యం ఎల్ సి గారడిగారు ఈ విషయంలో ప్రతిశాఖ చాలా వరకు సహాయ పడగలదని కుద్వా గారన్నారు ఏయే ఇరిగేషన్ పనులు ప్రారంభింపబడినవి యేమి యెంతవరకూ పూర్తి అయినది కలెక్టరుగారు జాబితా చదివారు 80 లక్షల రూ ల వ్యయం అంచనా వేయబడినవి

(4-వ పేజీ చూడుండు)

ఎడారుల పెరుగుదలను అరికట్టేందుకు మార్గాల అన్వేషణ

జోధ్‌పూర్‌లో పరిశోధన కేంద్ర స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 7 ఎడారులను మార్చి తగిన పరిశోధనలు చేసి, వాటి పెరుగుదలను అరికట్టేందుకు తగిన మార్గాలను కూర్చి ఆలోచించేందుకుగాను భారతప్రభుత్వం ఒక పరిశోధన కేంద్రాన్ని జోధ్‌పూర్‌లో నెలకొల్పనున్నట్లు కేంద్రప్రభుత్వం ఛీఫ్ ఇంజనీరు శ్రీ ఏ ఎస్ ఖోస్లా పేర్కొన్నట్లు పల్లడిచేసారు

రాజస్థాన్ ఎడారులను కూర్చి ఇప్పటి జరిగిన చర్చ పరిషత్తులో మాట్లాడుతూ, తూ ఎడారి విస్తృతి కాపుండా చూడడానికిగాను భారతప్రభుత్వం తగిన ఆలోచనలు చేస్తున్నదని, ఇటువంటి ఆలోచనలలో ఒకటి ఆరావళి పర్వత పశ్చిమదిగ్భాగంలో అడవులను పెంచడం అన్నది ఒకటి అని ఆయన చెప్పారు

రాజస్థాన్ ఎడారి విస్తృతిని తగ్గించేందుకు అయిన పథకాలక్రింద ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్టులో 4 లక్షల రూపాయలు కేటాయించివుంది అదీకాక కొన్ని కొన్ని అంతర్జాతీయ వ్యవస్థలుగూడా యీ ఎడారిని అరికట్టడంలో శ్రద్ధనుచూపిస్తున్నాయి ఇట్టి సంస్థల్లో ముఖ్యంగా పేర్కొనదగింది సమితివిద్యా సామాజిక సాంస్కృతిక వ్యవస్థ ఇప్పుడు జోధ్‌పూర్ కేంద్రానికి సహాయం చేయడం విషయమై యీ వ్యవస్థ నియమించిన సాంకేతికుల సంఘం సమాలోచనలు జరుపుతున్నది

రాజస్థాన్‌లో ఖనిజాలు కొల్లలుగా ఉన్నాయి ముఖ్యంగా మైకా ఇక్కడ బాగాలభిస్తుంది బొగ్గాలు జంపుగూడా బాగా దొరుకుతాయి ఇక ఉప్పుసంగతి చెప్పనవసరంలేదు ఇంతసౌభాగ్యం ఉన్నా, దేశంవైశాల్యంలో 11% వైశాల్యంగల యీ ప్రాంతం అంతినివాసయోగ్యం కాకుండా వుంది దేశంజనాభాలో ఐదోపరగంటు జనాభాగూడా ఇక్కడనివసించుచుండం లేదు అంగువల్ల ఈ ప్రాంతంలో ఎడారి పెరుగుదలను అరికట్టి సమాజ సంపదల అభివృద్ధికి దోహదంచేస్తే ఇది దేశంలో అతిముఖ్యమైన రాష్ట్రాలలో ఒకటి అయితీరుతుంది ప్రభుత్వం అట్టి అభివృద్ధికి కృషిచేస్తున్నది

రష్యా సుప్రీం సోవియట్ సమావేశం

జనరలిస్సిమోస్టాలిన్ గైర్ హాజరు

లండన్, మార్చి 7 రష్యా సుప్రీం సోవియట్‌లో 1952 బడ్జెట్టు ప్రసంగింపబడిన సందర్భంలో ప్రధాని స్టాలిన్ సభకు హాజరు కాలేదు జరిగిన అరుసంవత్సరాలలోనూ ఆయన మానివేది ఎప్పుడులేదు 1947 నుంచి 1951 దాకా ఏటా ఆయన ఈసమావేశానికి హాజరౌతూనే వున్నారు ఈ హాజరు కాకపోవడం ఇదే మొదలు అయితే జనవరి 21 వ తేదీనాడు జరిగిన లినిన్ వర్ధంత్యుత్సవాలకు ఆయన హాజరయ్యారు

ఇక సుప్రీం సోవియట్‌కు హాజరైన కమ్యూనిస్టు పెద్దలు ఈవరుసలో కూర్చున్నారు మొదట మాలటోవ్ ఆతర్వాత జార్జిమాలంకోవ్, తర్వాత లావ్రెంటి బెరియా, తర్వాత మార్షల్ ఒకోషిలోవ్ తర్వాతఅనాస్టాస్ నికోయన్, తర్వాత మార్షల్ నికోలాస్ బుల్గనిన్, తర్వాత ఎల్ కాగానోవిచ్ తర్వాత అండ్రి అండ్రీయేవ్, తర్వాత ప్రెసిడెంటుని కొలాయ్ స్వెర్నిక్ తర్వాతానికితాక్రుశ్చేవ్, తర్వాతి ఎ ఎస్ కోర్యాజిన్

మాస్కో రేడియో ఈసభకు హాజరైన పాలిట్ బూరో సభ్యుల పేర్లన్నీ ప్రకటిస్తూ, వారితోపాటు కలిపి, ఖేయిల్ పెస్టాన్, ఎస్ కె పాపాస్మ్ రెంకో, ఏ ఎస్, స్కిరియటో వీ పేర్లు గూడా ప్రచారం చేసింది ఈ ముగ్గురిని రష్యన్ పాలిట్ బూరో సభ్యులలో కలిపి చెప్పడం ఒక సంప్రదాయంక్రింద కొంతకాలంగా వస్తున్నది అయితే, వీరు పాలిట్ బూరో సభ్యులని మాత్రం అధికారికంగా ఇంతవరకు ఎట్టిప్రకటనగాని లేదు

న్యూస్ ప్రింట్ వాడకం

న్యూఢిల్లీ మార్చి 7: న్యూస్ ప్రింట్‌ను ఒక్కప్రతికలకేగాక ఇతర గ్రంథాలను అచ్చువేసుకోడానికి ఇచ్చిన పొక్కర్యాలను భారతప్రభుత్వం 1952 మార్చి 15 నుంచి ఆరు నెలలవరకు పొడిగించింది

రెండువారాల్లో ధరలు నిలకడ కావచ్చు

ఢిల్లీఆర్థికవర్గాలవిశ్వాసం: ఇప్పటికి హైద్రాబాదులో కోటిన్నర నష్టం

న్యూఢిల్లీ, మార్చి 7 అనలే కుంగిపోతున్న మార్కెట్లలో, భయభ్రాంతులై ఉన్న స్పెక్యులేషన్ వ్యాపారస్తులు తెగఎడి అమ్మకాలు జరుపుతున్నందువల్ల, దేశమంతటా టోకుధరలు తగ్గిపోతునే ఉన్నవి అయితే భారతప్రభుత్వం మటుకు ఈ పరిస్థితులకు ఆందోళన చెందనట్లు కనిపిస్తున్నది ధరలు తగ్గించాలనీ, ద్రవ్యోల్బణను అరికట్టాలనీ తాము అనుసరిస్తున్న విధానానికి ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగానే ఉన్నట్లు ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తున్నది

వారం రోజులనుంచీ పడుతున్న ఈ ధరలపాటు మరి పదిహేను రోజుల వరకూ సాగవచ్చుననీ, ఆ తరవాత ధరలు నిలవదొక్కుతుని ఢిల్లీయుద్ధానికి ముందున్న స్థాయిలో స్థిరపడవచ్చుననీ ఢిల్లీ ఆర్థికవర్గాలు భావిస్తున్నారు ఈ మాంద్యం ముఖ్యంగా డిబ్బు లావాదేవీల ఫలితంగా వచ్చిందే కాని ఆర్థిక వ్యవస్థ మార్పులవల్ల వచ్చింది కాదని వారు చెపుతున్నారు స్పెక్యులేషన్, ఓవర్ ట్రేడింగ్ (మార్కెట్ అవసరాలకూ, తిమళ కిన్నీ మించి లావాదేవీలుజరపటం), భారీగా పరుకు నిలవచేయటం, ధరలు హీనంగా ఉన్న మార్కెట్లో పరుకును కుమ్మరించటం, విదేశాల్లో ఇండియా పరుకులకు గిరాకీ తగ్గటం, కొరియాయుద్ధం శాంతింగా పరిష్కారం కావచ్చునని సూచనలు కనిపించటం-ఇవన్నీ ప్రస్తుత పరిస్థితికి కారణాలుగా చెప్పబడుతున్నవి

ఈ అవాంతరంలో డబ్బుతినే పరిక్రమకు తోడ్పడడానికి ప్రభుత్వం ఆ పరిక్రమల ఉత్పత్తులఎగుమతిని ప్రోత్సహించ వచ్చునని చెప్పబడుతున్నది దూది కనీసధరల విషయమై ఆర్థిక మంత్రి చేకముఖ్ ఇటీవల ఒక హామీ ఇచ్చారు అవసరమయితే ప్రభుత్వమే పరుకును కనీసధరలకు కొంటుందనీ, 1943, 1945 లలో అట్లాగే చేశామనీ ఆయన తెలియజేశారు

కోట్ల రూపాయల నష్టం

అయితే ఇప్పటికి కలకత్తా, బొంబాయిలలోనే స్పెక్యులేటర్లు కొన్నికోట్ల రూపాయలు నష్టపడి ఉంటారని తెలుస్తున్నది

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో వ్యాపారస్తులు ఇప్పటికి 1,84,00,000 రూపాయల నష్టం పొందినట్లు తెలుస్తున్నది ఇందులో పండి బంగారు వ్యాపారస్తులు 85 లక్షలూ, నూనె గింజలు, ఆపరాల వ్యాపారస్తులు మిగతా మిగిలిన వారు 14 లక్షలూ, నూనె, ఆపరాల వ్యాపారస్తులు దాదాపు కోటిరూపాయలూ నష్టపడినట్లు తెలుస్తున్నది ఖమ్మంమెట్టువంటి ముఖ్య మార్కెట్లన్నీ మూడురోజుల నుంచీ మూసివేయబడినవి ఘోరంగా బాంబే లో ధాన్యం మార్కెట్లన్నీ కొలనిర్ణయం లేకుండా మూసివేయబడ్డవి

మద్రాసు పరిస్థితి

మద్రాసులో ధాన్యాల చిల్లరధరలు నూటికి 25 మొదలు 35 వంతులు అరుసుపడిపోయినట్లు తెలుస్తున్నది మార్కెట్ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నందువల్ల ధరలపాటును అరికట్టవలసినదని దిల్లీనుంచి భారతీయ వాణ్యమండలి కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేసింది మద్రాసు స్టాక్ మార్కెట్ కూడా కూడాపడిగానే వున్నది

మధురలో పప్పుపదార్థాల టోకు ధరలు 80 వంతులవరకూ తగ్గిపోయినవి కాఫీగింజలు హండ్రెడ్ వెయిట్ 218రూపాయలు (22 రూపాలు తగ్గుదల)అమ్ముడుపుతున్నవి వ్యాపారం మందకొడిగా ఉన్నది విరుధునగర్ పత్తిమార్కెట్ వారంరోజులపాటు మూయబడ్డది

వివిధ మార్కెట్ల పరిస్థితి

దేశంలో వివిధ మార్కెట్ల పరిస్థితులు ఈవిధంగా ఉన్నవి

బొంబాయి -ధరల పాటును నిలవరించటానికి వ్యాపారస్తులు ఎంతప్రయత్నిస్తున్నా ధరలు పడిపోతున్నవి స్టాక్ మార్కెటు మూయబడ్డది మార్కెట్ నియమాలను అనుసరించి ప్రతిండాలో పాయికారిగా జరిగే వ్యాపారాలను స్టాక్ ఎక్సుఛేంజ్ నిషేధించింది పండి- బంగారు వ్యాపారం కూడా నిలిచిపోయిఉన్నది అయితే బంగారం 91, పండి 166 ధర పలుకుతున్నవి పండి బంగారు వ్యాపారస్తుల సంఘం అవాంతర పరిస్థితిని ప్రకటించారు

నూనె మార్కెట్ మూయబడినది కాని అనధికార లావాదేవీలు జరుగుతున్నవి రేడీకాటన్ మార్కెట్ 8 రోజులవరకూ మూయబడి ఉంటుంది లోపోల మార్కెట్ ధరలు కంట్రోలు ధరలకన్నా తగ్గినవి నీనం 187-8 0 జింక్ 184, తగరం 150

అయితే మామూలు జనానికి మాత్రం ఒక్క పండదార తప్పితే, తుకలీ వస్త్రకటి ధరలకు దమ్మిడీ తక్కువగా నయినా దొరకటంలేదు

కలకత్తా స్టాక్ మార్కెట్ వ్యాపారం ఎగుడుదిగుడుగా ఉన్నది అనధికార వ్యాపారాన్ని వ్యాపార సంఘం నిషేధించింది పండి బంగారు

4 వ పేజీ చూడుండు

ముఖ్యమంత్రికి ఢిల్లీ పిలుపు

తిరిగి కబురు రాలేదని ప్రకటన

మద్రాసు, మార్చి 8 "నన్ను మార్చి 8 వ తేదీన ఢిల్లీ రమ్మన్నారు అని జాన గవర్నరుగారికి విడ్కోలు ఉత్సవం పున్నందున రాలేనని చెప్పాను మళ్ళీ రమ్మని ఇంతవరకు పిలుపురాలేదు" అని మద్రాసు ముఖ్య మంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారు నేడు పత్రికా ప్రతినిధులకు చెప్పారు తర్వాతి వెదురాలా అనగా ముఖ్య మంత్రి ఇల్లా అన్నారు.

"ఆంధ్ర, తమిళ కాంగ్రెసు అధ్యక్షులు, టి టి కృష్ణమాచారిగారలు అక్కడే ఉన్నారు గదా కావలసిన విషయాలు అన్నీ వారి చెప్పగలరు నేను వెళ్ళవలసిన అవసరం వున్నదని నేను అనుకోవడంలేదు" 'ఇతర నాయకులకు ఆహ్వానం వచ్చినదనీ వారు ఎవ్వరనీ అడగ్గా ఎవరో వారు తెలియదు రాజాజీ ఒక్కరే ఉన్నారు' అని ముఖ్య మంత్రి అన్నారు మొరార్జీదేశాయి వలె మమ్మల్ని ఉండమంటే ఏమంటారనగా ముఖ్య మంత్రి సమాధానం ఇవ్వలేదు ఓడిపోయిన మంత్రిని ఒకరిని పోటీకి పెడితే మిగతావారికి కష్టంగా ఉండదా అనగా "కేంద్రం నిర్ణయిస్తే రాష్ట్రనాయకులపై కష్టం ఉండి వస్తరం లేదు" అని ముఖ్య మంత్రి అన్నారు

ఏనిర్ణయము చేయకుండానే కార్యవర్గసమావేశం వాయిదా

ఈ నెల 21 న కలకత్తాలో సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 8 ఎటువంటి తీర్మానమూ చేయకుండా నే కాంగ్రెస్ కార్యవర్గం 2 రోజుల సమావేశాన్ని నేడు ముగించింది, తిరిగీ మార్చి 21 తే పాయంత్రం 4 గం కలకత్తాలో నే కార్యవర్గ సమావేశం జరుగుతుందని నేటి సమావేశానంతరం కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రిగారు వెల్లడించారు

22 తే మధ్యాహ్నం 8 గం ఎ ఐ సి సి సమావేశం ప్రారంభమై 28 తే కూడా జరుగుతుంది

నేటి కార్యవర్గ సమావేశం ఎ ఐ సి సి లో ప్రతిపాదించబడే అధికారతీర్మానాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది, ఈ తీర్మానాలను అన్యథకు నెహ్రూ తయారుచేస్తున్నారు

మంత్రివర్గనిర్మాణ సమస్యను చర్చించనే లేదు

కార్యవర్గం ప్రస్తుత సమావేశంలో మదరాసు, తిరువాన్కూరు మంత్రివర్గాల నిర్మాణం విషయమై చర్చించనే లేదని లాల్ బహదూర్ శాస్త్రిగారు తెలియజేశారు

అవసరమైతె నెహ్రూ ఆదేశం

ఆయన ఇంకా ఈవిధంగా తెల్పియజేశారు:

"మద్రాసు మంత్రివర్గ నిర్మాణ సమస్యను అధ్యక్షుడు నెహ్రూ పరిశీలించే అవసరమయితే ఆ విషయమై మద్రాసుకు ఆదేశం పంపుతారు పార్టీ నాయకులని ఎన్నిక విషయమై కాంగ్రెస్ అధ్యక్షుడు కోర్కెం కలిగించుకొనటం జరగదు అయితే పార్టీ ఆయన కోర్కెన్ని కోరితే ఆయన ఆ విషయమై తిప్పకుండా పలహా ఇస్తారు"

మద్రాసు ముఖ్యమంత్రిని మంత్రివర్గ నిర్మాణం విషయమై చర్చించటానికి తాను ఆహ్వానించానని అయితే పాలక గవర్నరు పిడ్కోలు కొత్త గవర్నరు ఎదుర్కోలు పనులవల్ల ఆయన రాలేకపోయారనీ, అయితే త్వరలో నే ఆయన ఢిల్లీ రాకమ్మనని పంపితి నెహ్రూ తెలియజేశారు.

కాంగ్రెసు నియమావళి సంస్కరణలు

కాంగ్రెసు నియమావళి సవరణల విషయమై నేటి సమావేశం చర్చించిందనీ, అయితే ప్రధాన సంస్కరణలు ఏవీ ఆలోచనలో లేవనీ లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారు సవరణలు ఈ కింది అంశాలమీద ఉన్నవి

(1) ఎసెంబ్లీ పోలింగ్ స్టేషన్ ప్రాంతాల ననుసరించి ప్రాంతీయ కాంగ్రెసు సంఘాలను సవరించటం (2) కాంగ్రెసు సభ్యత్వ రుసుమును 1-0-0 నుంచి తగ్గించటం (3) కేంద్ర, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైనవారికి రాష్ట్ర, జిల్లాసంఘాలతో సంబంధం కలిగించటద్వారా ప్రజలతో సంబంధం కలిగియుండేటట్టు చేయటం

మతిపర్గ సంస్థలపట్ల కాంగ్రెసు వైఖరిని నిర్ధరిస్తూ పండితనెహ్రూ ఏ ఐ సి సి లో ఒక తీర్మానం ప్రతిపాదించ బోతున్నారని లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారు

తిరువాన్కూర్ కొచ్చిన్

ట్రివేండ్రమ్, మార్చి 7: తాను తయారుచేసిన మంత్రులజాబితాగురించి కాంగ్రెసు అధిష్టానవర్గంతో చర్చించి వారి ఆమోదంపొందే నిమిత్తం, తిరువాన్కూర్ కొచ్చిన్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు ఏ జె జాన్ ఈ అవసరార్థం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు మాజీ ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పొనంపల్లి గోవిందమీనన్, కాసనసభ్యుడు శ్రీ పరీస్ గారలు కూడా జాన్‌తంబ ఢిల్లీ వెళ్ళారు

మంత్రివర్గజాబితాలో ఈ ఇద్దరు పేర్లుకూడా చేర్చవలసిందని అధిష్టానవర్గం నుంచి ప్రతిపాదన వచ్చినట్లు కొన్నిరోజులక్రిందట తమంతిపుట్టింది కాని ఇక్కడి మళయాళీ పత్రికలు ప్రకటించిన మంత్రివర్గ జాబితామాత్రం ఈ ఇద్దరు పేర్లు కనిపించటంలేదు.

భారతరాజ్య పరిషత్తు

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 7 భారతరాష్ట్ర పరిషత్తుకు పశ్చిమబెంగాలు, హైదరాబాదు, మైసూరు, మద్రాసు, ఢిల్లీ, వింధ్యప్రదేశ్, హిమాచలప్రదేశ్ నుంచి సభ్యులను ఎంపిక కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిచేసింది ఈ సభ్యులపేర్లు రేపు ప్రకటింపబడగలవని తెలుస్తున్నది

ఈ పరిషత్తు ఎన్నికలకు కాంగ్రెసు ఈ విధంగా ఆయా రాష్ట్రాలలో పోటీ చేస్తుంది పశ్చిమ బెంగాలు 9 హైదరాబాదు 6, మైసూరు 5, మద్రాసు 11, ఢిల్లీ—1, వింధ్యప్రదేశ్ 8, హిమాచలప్రదేశ్—1

తక్కిన రాష్ట్రాలలో నిల్వదలచుకున్న సభ్యుల విషయమై ఈ కమిటీ రేపు విచారిస్తుంది

పశ్చిమ బెంగాలునుంచి ఈ పరిషత్తుకు నిలవదలచుకున్న అభ్యర్థుల జాబితాను, పశ్చిమ బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ పంపినజాబితాను పంపినట్లు కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదించింది వీరిలో మాల్వీయ సయ్యద్ నౌషాలీ, శ్రీ కె కె బిశ్వాస్, శ్రీ సుకుమార్ చంద్ర మజుందార్ ప్రభృతి ప్రముఖులు వున్నారు

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఢిల్లీనుంచి రాష్ట్రపరిషత్తుకు అభ్యర్థిగా నిర్ణయింపబడ్డారు

స్టేట్ కౌన్సిలుకు హైద్రాబాదు కాంగ్రెసు అభ్యర్థులు

హైద్రాబాదు, మార్చి 8 కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘంవారు హైదరాబాదు నుంచి స్టేట్ కౌన్సిలు ఎన్నికలకు ఈక్రిందివారిని అభ్యర్థులుగా నిర్ణయించారు

శ్రీయుతులు డి డి ఇటాలియా, యస్ కె కార్వాటి యస్ మూర్తి ఉస్మాన్ పాషానీ, యస్ ఎస్ రెడ్డి, మిస్ పద్మజాబాయుడు

స్టేట్ కౌన్సిలులో హైద్రాబాదుకు 11 స్థానాలు కేటాయింపబడినాయి కాని, అందులో 6 స్థానాలకు మాత్రమే పోటీ చేయడానికి కాంగ్రెసు నిశ్చయించింది

ఈ 6 స్థానాలకూ సంస్థాన కాంగ్రెసు ఎన్నికల సంఘం 18 పేర్లు దీపార్సు చేసిపంపివుండింది

సంస్థాన శాసనసభ 27 వ తేదీనాడు ప్రచారంగా సమావేశమై పన్నుగే స్టేట్ కౌన్సిలుకు 11 మంది అభ్యర్థులను ఎన్నుకొంటుంది

హైద్రాబాదులో స్టేట్ కౌన్సిలు ఎన్నికలు

సికింద్రాబాదు, మార్చి 7 హైదరాబాదు నుంచి 11 మందిని ఎన్నుకోవలసిన స్టేట్ కౌన్సిలు ఎన్నికలకు సంస్థాన శాసనసభ కార్యదర్శి యస్ హనుమంతరావుగారు ఈ క్రింది కార్యక్రమం నిర్ణయించారు

హైదరాబాదు శాసనసభ సహాయ కార్యదర్శికిన్ని, హైదరాబాదు అసిస్టెంటు రిటర్నింగు అధికారులున్ను నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరుగడువు తేదీ ఈనెల 18 అనుగు పటి 14 వ తేదీనాడు నామినేషన్ల పరిశీలన పోలింగు తేదీలు విడిగా ప్రకటిత మౌతాయి

శ్రీ ప్రకాశ్ నిర్వహిస్తున్న శాఖలు

న్యూఢిల్లీ, మార్చి 7: శ్రీ ప్రకాశ్ మద్రాసు గవర్నరు పదవిని స్వీకరించిన అనంతరం ఆయన కేంద్ర ప్రభుత్వంలో వహిస్తున్న సమాజ సంపదల శాఖను ప్రధానమంత్రి నెహ్రూ స్వీకరించగలరని నేడు వెల్లడి చేయబడింది.

శ్రీశ్రీ ప్రకాశయే నేడు తన గౌరవార్థం జరిగిన ఒక విందులో ఈవిషయాన్ని వెల్లడిచేసారు ఈవిందుకు అమెరికా రాయబారి కాల్సు' డా ఎస్ ఎస్ భట్నాగర్‌లు వచ్చారు

విదేశీ పెట్టుబడులకు ఇండియాలో సంపూర్ణ స్వేచ్ఛ

అమెరికాలో భారతరాయబారి ప్రకటన

లాస్ ఏంజలిస్, మార్చి 8 "భారతదేశం విదేశీ పెట్టుబడులకు ఎటువంటి ఆటంకాలనూ లేకుండాచేసి, పరిశ్రమలను అభివృద్ధి చేయటంలో సంపూర్ణ స్వేచ్ఛనిచ్చింది" అని భారతి రాయబారి బి ఆర్ సేన్ నేడిక్కడ లాస్ ఏంజలిస్ వాణిజ్యమండలిలో ప్రకటించారు

ప్రస్తుతం ఆహారకొరతను అరికట్టే నిమిత్తం వ్యవసాయాభివృద్ధి మీదనే భారతప్రభుత్వం విశేషశ్రద్ధను వహిస్తున్నదని ఆయన అన్నారు

మైసూరు అసెంబ్లీ

హనుమంతయ్య నాయకత్వానికి అధిష్ఠాన వర్గామోదం

న్యూఢిల్లీ, మార్చి 7 మైసూరు శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకునిగా కె హనుమంతయ్యగారి నియామకాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈనేళ ఆమోదించినట్లు తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

త్వరలో ప్రకాశం-పటేల్ ఉత్తర ప్రత్యుత్తరాల ప్రకటన

మద్రాసు, మార్చి 8 ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్య కూర్చి భారతి ప్రధాని నెహ్రూగారు యిటీవల ప్రతికాప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి శ్రీ టి ప్రకాశంపంతులుగారు అడ్డుపడ్డట్లు అభిప్రాయం తెలిపి యుండినారు అవిషయమై శ్రీ ప్రకాశంగారు అన్నట్లో ఉపప్రధానిగానుండిన శ్రీ వల్లభాయ్ పటేలుగారిక

అవెరీ కంపెనీ లి.
గుంటూరు.
6/500 రైల్వే స్టేషన్ రోడ్డున ఎక్కువ విశాలమైన చోటికి మార్చియున్నారు
Telegrams "WEIGHING'

మనోహ్లాదమైన చల్లదనం హాయి కలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్లా
తలనూనె
దాని శాశ్వత సువాసన పాటిలేనిది పుష్కలముగా కిరోజములను పెంచుటకు ప్రశస్తమైనది
●
నేటి నుండి వాడటం మొదలు పెట్టండి పెద్ద సీసాలన్నిటిలోను దొరకును
బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
ఏజంట్లు
ఎన్ జేకాయ్‌గాండర్ & కంపెనీ,
41 బందరువీధి మద్రాసు

(బహిష్కృ) ఏ హెచ్‌వువలన అగి పోయినను విరిపాయ మైన జుట్టు ప్రకృతి (గవర్నమెంటు రిజిష్టరు) వేసిందపట్టే ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7 0 0 వంతా విరోదమునకు పర్యాప్త శాస్త్రీయకము రూ 4/ పెద్దశాలము రూ 7 8 0 వి పి ఆలాలు 14.

(ఒరుబీజము) పిత్రు కాయ వాసి. జారి కాలు, ఒరుబీజము వాతరోగము తి. హెచ్ అలర్‌తో వెంటనే నివారింపబడును మొదటగా కొప్పి దాని క్రమమే శోషను రు 4. శోషకు నుండు రూ 3
KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 25.
స్టాకిస్టులు: మెప్పర్సు మిలాన్ అండ్ మిల్లర్ 157 బ్రాడ్వే మద్రాసు

బహుమతులు

జె. డబ్ల్యు డి పోస్ట్ గ్రేస్ టానిక్ కొన్నవారికి 1-8-52 తేదీనుండి కొంతకాలము కొన్ని సీసాలకు పెక్కులు పెట్టి పేకింగు చేయబడును ఆ పెక్కు లభించిన వారు తమకు అమ్మినవారివద్దనే పెక్కులో తెలిపిన బహుమతిని పొందవచ్చును
జె డబ్ల్యు డిపో, కాకినాడ

బహుమతి రు 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)
తెల్ల వెంట్రుకలను పోగొట్టును
రంగులనుమారి మోసపోవద్దు అది శాశ్వతికమగు మా సువాసనగల "మజా మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సంవ వయస్సువరకు వెంటుకలను పల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులు రావియదు. "జ్ఞానశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును "కొద్దిగా వెరిసివుంటే ఒక సీసా రూ 3 8-0, 3 సీసాలు రూ 9-0-0 సగము వెరిసివుంటే ఒకసీసా రు. 5 0-0 3 సీసాలు రూ. 12/- పూర్తిగా వెరిసి వుంటే ఒకసీసా 7/ 3 సీసాలు రూ 18/ ఇది పనిచేయదని నిరూపించిన రూ 500/
INDRA LABORATORIES
(18) P O RajDhanwar (H Bagh)

బోధకాలు
బాగ వాడి చూడబడిన ఆర్సెనో సైపాయిడ్ మందు ఉపయోగించేవరకు బోధకాలు వయంకాదని అనగూడదు. మీ స్వంత వైద్యుణ్ణి చూడండి లేదా వివరము లకు మాకు ఇంగ్లీషులో వ్రాయండి
Calcutta Clinical Research Association Ltd, 10 RawdonSt, Calcutta - 16

కావలెను

ఈ క్రింద స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతభాగ్యతిపై విక్రయించుటకు న్యూసువండర్లు కావలెను.

ఊరు	జిల్లా
1 విజయవాడ	కృష్ణా
2 మాడుగుల	విశాఖపట్నం
3. ఘనపురం	నిజాం
4 కర్నూలు	కర్నూలు

మేనేజరు, ఆంధ్రపత్రిక

దేశ ఆహార సమస్య

డైరెక్టర్ జనరల్ అభిప్రాయం

మదరాసు, మార్చి 7: ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ డైరెక్టరు జనరలు శ్రీ ఆర్ యస్ కృష్ణస్వామిగారు ఢిల్లీనుంచి విమానంలో నిన్న మధ్యాహ్నం మదరాసు వచ్చారు.

కేంద్రమునుండి మదరాసు రాష్ట్రానికి ఆహారధాన్యాల సహాయ్యం ఎంత లభించునదనే సంగతిని శ్రీ కృష్ణస్వామిగారు తెలుప యిష్టపడకపోగా ఆ సంగతి తెలియటానికి ఢిల్లీనుండి ఆహారమంత్రి వచ్చేదాకా వేచియుండడం మంచిదని వారు అన్నారు.

దేశం మొత్తంమీద ఆహార పరిస్థితి మార్చి డైరెక్టరు జనరలు అభిప్రాయం తెలుపుతూ, బియ్యం సప్లయి స్థితి మాత్రం కష్టంగా నుండుట తప్పితే మొత్తంమీద ఆహారస్థితి అదుపులో నున్నట్లు చెప్పారు.

ఆహారకొరతి ఎక్కడ ఏర్పడితే అక్కడికి తొందరగా సప్లయిలు రవాణా అవుతూ వచ్చిందని, ఆ విధంగా పరిస్థితి ఏర్పడ్డ ప్రాంతాలలో జయప్రదముగా సహాయ్యము లభింపచేయడమైనదని కూడా వారు చెప్పారు ఈ సంవత్సరం ఆహారధాన్యం దిగుమతులు నిరుటికంటే చాలాతక్కువగా నుండవచ్చునని తనకు తోస్తున్నదని శ్రీ కృష్ణస్వామిగారు అన్నారు. ఈ కారణంచేత బియ్యంలో కలిగే లోటును అదనపు రాష్ట్రాలలో సేకరణ ద్వారా భర్తీ చేసుకోవాలని వారు అభిప్రాయం తెలిపారు శ్రీ కృష్ణస్వామిగారు శ్రీ మున్షీగారితో కలసి పట్టు కడప, కర్నూలు, అనంతపూరు జిల్లాలలో ఇటీవ ప్రాంతాలను పర్యటిస్తారు

రాష్ట్ర ప్రభుత్వాధికారులతో చర్చలు

మద్రాసు, మార్చి 7 భారత ప్రభుత్వ ఆహారశాఖ డైరెక్టరు జనరలు ఆర్ ఎస్ కృష్ణస్వామిగారు ఇవాళ మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖ కార్యదర్శి ఆర్ ఎ సుందరంగారితో మున్షీ కాక సందర్భంలో ఉభయ ప్రభుత్వాలకు సంబంధించిన వ్యవహారాలను గూర్చి చర్చించారు

మదరాసుకు ధాన్య కేటాయింపు

మదరాసు రాష్ట్రానికి మార్చి మాసంలో 10000 టన్నుల బియ్యం 34900 టన్నుల గోధుమలు 17700 మైలో కేటాయింపబడినవి

తిరువాంకూరు కొచ్చినకు 23000 టన్నుల బియ్యం, 20000 టన్నుల గోధుమలు మైసూరుకు 10000 టన్నుల గోధుమలు 5000 టన్నుల మైలో యిజి కొలమునకు ప్రత్యేకింపబడియున్నవి

ఆహార ఉద్యోగుల సభ

దక్షిణప్రాంతం ఆహార ఉద్యోగులు అవగా, మదరాసు, మైసూరు, తిరువాంకూరు కొచ్చిన్ ప్రాంతాలవారు మార్చి 13వ తేదీని రీజనల్ ఆహార డైరెక్టరు అధీనులో యీ నూడూరు రాష్ట్రాలకు సంబంధించిన ఆహార సమస్యలను చర్చించుటకు సమావేశం అవుతారు

సినిమా ప్రవేశరుసుం కంట్రోలు

రివిన్యూ మంత్రివద్దకు రాయబారం

మదరాసు, మార్చి 6: కొంతమేరకు మంచుగా సినిమా ప్రవేశ రుసుమును కంట్రోలు చేస్తూ మదరాసు ప్రభుత్వంవారు ఫిబ్రవరి 8 తేదిన జారీ చేసిన హోంశాఖ 461 నంబరు వుత్తర్వును రద్దుచేయగోరుటకు దక్షిణ భారతిఫిలింవాణిజ్య మండలి తిరుపుకీయుతులు టి విశ్వనాథ్ సుందరరాజులు రామానుజం పి. కె ఇరాణి టి నాగరాజ్, టి కన్నావిరన్, పి ఆర్ నాయర్, సుందరసంబాయుడు నారాయణన్ టి వేణుగోపాలరావు చిన్నయ్యరాజాగార్లు, రివిన్యూమంత్రి శ్రీపిశారామరెడ్డి, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఓ పుల్లారెడ్డిగార్ల వద్దకు నిన్న మధ్యాహ్నం రాయబారంపోయి ఒక విజ్ఞప్తిని సమర్పించారు

విజ్ఞప్తిలో ఇంకా ఇట్లా తెలియజేశారు యుద్ధకాలంలో కూడా ఇటువంటి వుత్తర్వు జారీకాలేదు గతి పాతికళ్లలో సినిమాపరిశ్రమ అనేక పరిస్థితులను ఎదుర్కొంది నిర్మాణ ఖర్చులు, ప్రదర్శనశాలల నిర్వహణ ఖర్చులు పెరిగినా ప్రవేశ రుసుములను ప్రదర్శకులు పెంచలేదు 1939 నుండి కొద్దిగ పెరిగినా అది పన్నుకు పెంపకంవల్ల వచ్చిన పెరుగుదలే అదీగాక ఈ వుత్తర్వు సినిమాటోగ్రాఫిక్ చట్టం కిక్షం 5 (3) క్రింద చేయబడిందన్నారు. అల్లాగైతే ఈ వుత్తర్వు పదను బట్ట ఉద్దేశ్యాలకు భిన్నంగావుంది. అదీగాక అవసరమైన ఆహారపదార్థాలమీద కంట్రోలు లేకుండా ఇటువంటి కంట్రోలుకు పూనుకొనుట వింతగవుంది ఇది సినిమా ప్రదర్శనవ్యక్తిలో కలుగచేసు కోపకడం అవుతుంది ఇటీవలను అంతర్జాతీయ చలన చిత్ర ప్రదర్శనము సందర్భమున అనేక దేశాల చిత్రపారిశ్రామికులను కలుసుకోవటం తటస్థించింది ఏ దేశంలోనూ ఇటువంటి ప్రవేశరుసుములు కంట్రోలు వున్నట్లు విన లేదు కనుక లైసెన్సు నుండి ఈ కొత్త మరుసు తీసివేయాలని కోరారు.

రైల్వేల వర్గీకరణ

సలహాసంఘ నిర్ణయాలు

న్యూఢిల్లీ, మార్చి 6 రైల్వేల పునర్వర్గీకరణ పథకంలో తిక్కిన మూడు ప్రాంతాలను యేర్పరిచే సూచనను రైల్వేల కేంద్ర సలహా సంఘం నేటి ఉదయం ఆమోదించిందని రైల్వే మంత్రివర్గం వారు నేడు ప్రకటించారు ఇప్పుడు నిర్మించే మూడు ప్రాంతాల్లో ఉత్తర రైల్వేకు ఢిల్లీ, ఈశాన్య రైల్వేకు గొరఖ్‌పూరు, ప్రాచ్య ప్రాంతానికి కలకత్తా ప్రధాన కార్యస్థానాలుగా వుంటాయి.

ఈ పథకు రైల్వేశాఖ మంత్రి అధ్యక్షతన సమావేశమైన సంఘమువారు యిచ్చిన అమూల్యమైన సలహాకు, వివిధ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వారితో సహకరించినందులకు కృతజ్ఞతలు చెల్లించారు

రైల్వేపనివారికి శ్రీ గోపాల స్వామి అయ్యంగారి సలహా

న్యూఢిల్లీ మార్చి 6: పార్లమెంటు డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారి గౌరవార్థమై తూర్పు పంజాబు రైల్వే యూనియను యేర్పాటుచేసిన సభకు రైల్వేల మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు అధ్యక్షత వహిస్తూ రైల్వే పనివారి స్థితికతులను అభివృద్ధి చేయడమే రైల్వే పనివారి యూనియన్ల కర్తవ్యమన్నారు 'పనివారు తమయిష్టందులను తొలగించుకొనగోరేటప్పుడు కార్మికులక్షేమాభిలాషుల అభిమానం కొల్పోయే పద్ధతులను అవలంబించరాదు అందోళన చేయాల్సినప్పుడే సక్రమపద్ధతులను అవలంబించాలి రైల్వే పనివారి యిష్టందులను సానుభూతితో విచారించి వాటిని తొలగించే సంప్రదాయాన్ని రైల్వే మంత్రివర్గం అవలంబిస్తున్నది ఇక ముందు కూడా ఈవిధంగానే జరుగుతుందని ఆశిస్తున్నాను, పనిచేయక పోవడంవల్ల రైల్వే కార్మికులకు లాభమే కలిగింది అని శ్రీగోపాలస్వామి అయ్యంగారు అన్నారు శ్రీ అనంతశయనం గారుమాట్లాడుతూ పనిచేసు తూర్పు పంజాబురైల్వేయూనియను ప్రతినిధులంగా వుండెనన్నారు 'తమ ప్రభుత్వం మన ప్రభుత్వము సక్రమపద్ధతులలో మన కష్టాలను తొలగించుకోవచ్చును' అని తమ యూనియను కార్మికులు తెలుసుకొన్నారు అని అయ్యంగారు అన్నారు

ఆంధ్ర నాయకులు ఏకమైతే ఆంధ్రరాష్ట్రం అవలీలగా వస్తుంది

అన్యాయ, జాతీయ కాంగ్రెసు మహాసంస్థ ప్రకాశ్చాయిలలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న ఆంధ్ర అగ్రనాయకులు చీలిపోయి ఎన్నికలలో ఒక్కుమ్మడిగా పరాజయం పొందారు తమలో ఏర్పడిన అనైక్యతే తామందరి పరాజయానికి కారణమని వీరు యిప్పటికైనా గుర్తించి, ప్రకాశం, రంగా, కళా వెంకట్రావు, సంజీవరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుగార్లు తదితర ప్రముఖులు ఏకమై కక్షాన్ని విస్మరించి, కాంగ్రెసు మహాసంస్థ ద్వారా ప్రజాసేవచేసి, ఆంధ్ర రాష్ట్రాన్ని అవలీలగా అవతరింప చేయగలరుగదా!

అదంటు-విద్యార్థి కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు

సేమవల్ జూనియర్ టెన్నిస్ ఛాంపియన్

మద్రాసు, మార్చి 8: ఈ ఏడాది బింబులీడన్‌లో జరిగే జూనియర్ టెన్నిస్ టూర్నమెంటులో ఇండియా తరపున పాల్గొనడానికి సేమవల్ జూనియర్ టెన్నిస్ ఛాంపియన్ ఆర్ కృష్ణన్‌ను అఖిల భారతలాన్ టెన్నిస్ సంఘం ఎన్నుకున్నట్లు తెలుస్తున్నది అనుభవంగడించిన వైకృష్ణన్ ఇంగ్లండులో మరికొన్ని యితర టూర్నమెంట్సులో కూడా పాల్గొంటాడు

తెనాలి కోవాపరేటివ్ సేలుసొసైటి ఎన్నికలు

తెనాలి, మార్చి 8 స్థానికకోవాపరేటివ్ సేలుసొసైటి కార్యవర్గపు ఎన్నికలు జరిగి యీ క్రిందివారు కార్యవర్గపు సభ్యులుగా ఎన్నికైనారు అధ్యక్షులు శ్రీ పన్నపనేని వెంకటరావు, డైరెక్టర్లు- గడ్డం చినవీరయ్య వి రామయ్య, సెల్వా సాంబశివరావు జి వెంకటేశ్వర్లు, ఎం లక్ష్మయ్య, కె వీరయ్యగార్లు. స్వ వి.

పోస్టుద్వారా బట్ట, నూలు రవాణా సౌకర్యం

మద్రాసు, మార్చి 8 పోస్టుద్వారా, బట్టలను, నూలును రవాణాచేయగలుగుటకుగాను యికనుంచి కలెక్టరు, రెవిన్యూడివిజనల్ ఆఫీసర్లు, దరఖాస్తులు పెట్టుకొన్నవారికి ప్రత్యేకంగా అనుమతి జారీచేసెదరని కంట్రోలు వస్త్రశాఖా డైరెక్టరుగారు తెలుపుతున్నారు

రివెన్యూ మంత్రి పర్యటన

మద్రాసు, మార్చి 7 మద్రాసు ప్రభుత్వ రెవెన్యూమంత్రి హోలామార్కి పిశారామరెడ్డిగారు భారత ప్రభుత్వ ఆహారశాఖామాత్యులు కె ఎం మున్షీగారితో 9, 10 తేదీల్లో చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పంచారం చేస్తారు 8 పాయంత్రం బొంబాయిల్లో బయలుదేరి 11 ఉదయానికి మళ్లీ తిరిగివస్తారు.

తణుకు పట్టణాభివృద్ధి

'పీపుల్స్ ఫ్రంటు' కృషి

తణుకు, మార్చి 8 ఈ పట్టణాభివృద్ధికై కృషి చేసేందుకుగాను ఏర్పడిన 'పీపిల్స్ ఫ్రంటు' వారు ఒక కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు ఆ కార్యవర్గానికి అధ్యక్షుడు కె నిష్టి కోదండ రామయ్య, కార్యదర్శులు జంధ్యాల ప్రకాశరావు, యర్రమిల్లి శేషగిరి రావుగార్లు, కోశాధికారి వారణాసి విశ్వేశ్వరరావుగారు; కార్యవర్గ సభ్యులు సంపర శేషగిరిరావు, దళిత సూర్యనారాయణ, పానుగంటి నరసింహారావు, బంగా సత్యనారాయణ, చింతలపూడి సత్యంగారు పీరు పట్టణంలో పలుచోట్ల బహిరంగసభలు జరిపి, దినుక కార్యక్రమం పంచాయతీ బోర్డు ద్వారా అమలు జరిపిస్తామని ప్రజలకు చెప్పారు

చెత్తను తొలగించి, మురుగునీటి కాలువలు త్రవ్వించి గ్రామాని పరిశుద్ధంగా చేయటం, ప్రతి వార్డులోనూ స్త్రీలకు మరుగుదొడ్డు, మెయిన్ రోడ్లలో సెప్టిక్ టాంక్ అమర్చిన పాయిఖానాలు, మరుగు దొడ్లు, వుచ్చలదొడ్లు నిర్మించటం, పంపుల ద్వారా నీటి పరఫరా ఏర్పాటు, కాలువగట్లను ఎత్తుచేసి వూరి మురుగు అందులో పడకుండా చూడటం, వీధుల వసతి గృహాలను నివేశన స్థలాలు మంజూరు చేయించటం, కొత్తరోడ్లు పార్కులు, ఆటస్థలాలు నిర్మింపచేయటం అన్ని వార్డులలోనూ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పటం పంచాయతీ పరిహద్దులను పెంచటం, పంచాయతీ ఆఫీసుకు స్వంత భవనాలు కట్టించటం మొదలైనవి (స్వ వి)

అనంతపురం ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవము

అనంతపురము, మార్చి 8 చిరకాలము ప్రభుత్వకళాశాల అధ్యక్షులుగా నుండి విద్యార్థుల గౌరవాభిమానములు చూరగొన్న శ్రీ యస్ ఆర్ కృష్ణమ్మ ఎం ఎ (క్యాంటబ్) గారి అధ్యక్షతన గత సాయంకాలం కళాశాల ప్రాంగణములో వార్షికోత్సవం జరిగినది

అధ్యక్షులు ఈ కళాశాలలో తమ పూర్వ పరిచయమును వివరించుచు తామాశించినట్లు కళాశాల పర్యవేక్షణతో సుఖాభివృద్ధిపొంది పెంపొందు చుండుట శుభావహమనియు, విద్యార్థులు తాము సంపాదించిన విజ్ఞానమును, గ్రామసీమలలో అవకాశములేక విద్యాహీనులుగనున్న తమ సోదరప్రజలకు అందించి తద్వారా దేశసేవ చేయవలెనని ఉద్బోధించారు

ప్రిన్సిపాలు శ్రీ మహీధరమ్ గారు కళాశాలని వేదికను అర్పించుచు ప్రస్తుతము 1005 మంది విద్యార్థులు యిందు చదువుచున్నారని నుడివిరి

వైస్ ప్రిన్సిపాలు జబాబ్ హబిబుల్లా గారి వందన సమర్పణతో సభ ముగిసినది

సాయిబాబా హైస్కూల్ వార్షికోత్సవం

అనంతపురం, మార్చి 8: శ్రీసాయిబాబా జాతీయోన్నతి పాఠశాలా వార్షికోత్సవము శ్రీ యస్ శ్రీనివాసులు (అడ్వకేట్) గారి అధ్యక్షతన క్రితం శుక్రవారంనాడు జరిగినది

స్కూలు అభివృద్ధిని గూర్చి హెడ్మాస్టరుగారు తెలియజేస్తూ తగినంత వసతులులేక చాలఇబ్బంది కలుగుచున్నదని అన్నారు.

పురప్రముఖులను విద్యాభిమానులను విరళములిచ్చి తద్వారా విద్యాదానమునకు తోడ్పడి ఇట్టి ఉత్తమసంస్థను పోషించవలెనని విజ్ఞప్తిచేశారు

శ్రీ కె ఎస్ రాఘవాచార్యులు గారు ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు

బారువలో అగ్నిప్రమాదం

దాదాపు రు 40 వేల ఆస్తి నష్టం

బారువ, మార్చి 6 నిన్న నీపూరిలో అగ్నిప్రమాదం సంభవించి 52 యిండ్లు కాలిపోయాయి దాదాపు రు 40 వేల ఆస్తి నష్టమైంది నిరుపేదలైన పల్లెవారు, మధ్యతరగతికి చెందిన కంపాలులు యీ ప్రమాదంవల్ల పూర్తిగా నష్టపోయారు చేపలుపట్టే వలలు, మగ్గాలు పోయాయి స్థానిక ప్రజలే తక్షణ సహాయం ఏదో చేసినప్పటికీ యీ అభాగ్యులకు అధికారఅధికారసంఘాలవారి సహాయం అవశ్యకమని పట్టణ రైతుకూలీ ప్రజాపార్టీ కార్యదర్శి టి అదినారాయణగారు తెలుపుతున్నారు.

కీ శే. ద్వారకాదీక్షితులుగారు

విజయనగరం, మార్చి 8: అనేక సంవత్సరాలపాటు కాంగ్రెసులో వుండి, జాతీయోద్యమంలో అనేక కష్టాలకు లోనయిన ద్వారకాధిపతిదీక్షితులు గారు నెల్లాళ్లక్రిందట చెందారని ప్రాయటానికి చింతిస్తున్నాము దీక్షితులుగారు కొద్ది రోజులుగా అస్వస్థగా వుంటున్నారు గౌరవార్థం నెల్లాటిరోజున సమావేశమయిన పురప్రముఖ సంఘ సమావేశం వాయిదా వేయబడింది వారి దహనకార్యాలు కూడా మూసివేయబడ్డాయి. స్వ వి.

చేనేతవారికి నూలు సప్లయి సమస్య

'నూలుమిల్లులు స్వాధీనం చేసుకొని అయినా పరిష్కరించాలి'

నిడుబ్రోలు, మార్చి 1: ఇటీవల చిలకలూరిపేట, పెదగంజాం ప్రాంతాలలో పర్యటించిన ప్రసిద్ధ కోటయ్యగారు ఈ ప్రాంతాలలో చేనేత కార్మికుల వృత్తికి ఆధారభూతమయిన నూలు కొరతి తీవ్రంగా వున్నదని తెలుపుతూ, ప్రభుత్వం ఇప్పుడు వున్న నూలు మిల్లులను స్వాధీనం చేసుకొని అయినా చేనేత కార్మికులకు చాలినంత నూలు సరఫరా చేయాలని కోరుకున్నారు చిన్న చిన్న యంత్రాలద్వారా ఆయా కేంద్రాలలో నూలు వుత్పత్తికి కల అవకాశాలను చేనేత కాంగ్రెసు పరిశీలిస్తున్నదని చెల్లడించారు బంజరు భూముల కందలకొలది ఎకరాలుగా కొందరు వ్యక్తులకు మంజూరు చేయకచిన్న చిన్న ఖండాలలో పేదరైతులకు యిమ్మని ప్రభుత్వాన్ని ఈయన కోరుకున్నారు

చీరగంజాం, పెదగంజాం మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలు ఏర్పరచి ఆ సంఘాలద్వారా వలలకు కావలసిన నెంబర్ల నూలుసప్లయి చేయిస్తే తప్ప యిప్పుడు మత్స్యశాఖ డైరెక్టరు మంజూరుచేసే నూలు చేపల పద్విపిడోగం కావనిపూడా ఈయన అంటున్నారు

మరో డెమోక్రటిక్ ఫ్రంట్

తిరుపతి, మార్చి 6: తిరుపతిలో డెమోక్రటిక్ ఫ్రంట్ అనే పేరిట ఒక కొత్త సంఘం యేర్పాటైంది గత ఆదివారంనాడు మొట్టమొదటి సారిగా బహిరంగ సభ జరిపి, తిరుపతిలో నీటిసరఫరా యెద్దడి విషయం చర్చించారు జి శివయ్యగారు సభకు అధ్యక్షత వహించారు యం శ్రీనివాసాచారి, టి యస్ ఆర్ చౌదరి, ఆర్ యం రత్నం, వి దశరథరావు గారలు, సభలో మాట్లాడారు

తిరుపతి నీటిసరఫరా స్కీమును వెంటనే అమలుజరపాలని ప్రభుత్వాన్ని, లారీలద్వారా నీరు సరఫరాచేయాలనీ మున్సిపాలిటీని కోరుతూ తీర్మానించారు (స్వ వి)

గంజాంజిల్లా గ్రామాలలో అగ్నిప్రమాదాలు

రు గురి మరణం, వందలాది కుటుంబాలకు నిరాశ్రయం

కటక్, మార్చి 6: యీ వారం, గంజాం ధేంకౌనల్ జిల్లాలగ్రామాలలో అగ్నిప్రమాదములవల్ల రు గురు వ్యక్తులు మరణించారు. అనేక వందల కుటుంబాలు నిరాశ్రయమైనవి

గంజాంజిల్లాలో బోలుపారా సమీపంగా ఉన్న కోలబో గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ దుర్మరణము పాలైనారు 550 కుటుంబాలు ఆశ్రయంలేక అల్లాడిపోతున్నవి

ఆపాయస్థితి బొంగోరడా గ్రామంలో 150 కుటుంబాలు నిరాశ్రయమైనాయి

గంజాంజిల్లాలోనే బొయికాని సమీపంగా బట్టపాద అనే గ్రామంలో 30 కుటుంబాలు ఆశ్రయం కోల్పోయినది యిద్దరు వ్యక్తులు ప్రమాదంలో మరణించారు ధేంకౌనల్ జిల్లాలో రాయితోరణి గ్రామంలో 85 కుటుంబాల యిండ్లు పరకు రాయి(పీతి అయినాయి 27 మేకలు ఒక ఆవు అగ్నికి ఆహుతియైనాయి గంజాం జిల్లాలో మరో గ్రామంలో ఉన్న 400 యిండ్లు పూర్తిగా తగులబడిపోయినవి

(పి టి ఐ)

తణుకువద్ద స్త్రీహత్య

తణుకు, మార్చి 6 కొవ్వూరు తాలూకా దొమ్మేరునుంచి అంతిర్వేది తీర్థానికని బయలుదేరిన ముదుమారి మూర్తి కాంతమ్మ అనే 30 ఏండ్ల స్త్రీ దారిలో పొగాకుతోటలో హత్యగావింపబడింది ఆమెవంటిపై నున్న నగా యిక్కడ ఒకవ్యక్తికనిపించగా కొవ్వూరు సర్కిల్ యిన్‌స్పెక్టరు ఆర్ శేషగిరి రావుగారు పటుకొన్నారు ఈమె హత్యకు కారకుడైనట్లుగా అనుమానించబడిన ఆమెదగ్గిరబంధువు పరారీలో వుండగా పట్టుకొని పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు (స్వ వి)

కీ॥ శే॥ లక్ష్మీబాయమ్మగారికి కాశేశ్వరరావుగారి జోహార్లు

విజయవాడ, మార్చి 6: "అనేక సంవత్సరాలలో సహజ అంధకారంలో జన్మించిన స్త్రీలలో అత్యుత్తమ శ్రేణికి చెందినది శ్రీమతి పున్నవ లక్ష్మీబాయమ్మగారు. ఆమె పవిత్రజీవితము, పున్నతాదర్శాలు, అఖండత్యాగము, నిరంతర దేశసేవ భావితరాలవారికి ఆదర్శప్రాయములు కాగలవని" అని పేర్కొన్నారు అయ్యదేవర కాశేశ్వరరావుగారు వారదగిన నివేదన వ్యవస్థాపకురాలు శ్రీమతి పున్నవ లక్ష్మీబాయమ్మగారికి జోహార్లు అర్పించారు ఆమె ఆత్మకు శాశ్వతశాంతిపథం చేకూరుగాక యని కాశేశ్వరరావుగారు భగవంతుని ప్రార్థిస్తున్నారు.

తెలుగులో అనువాద సాహిత్యం

ప్రాబల్య హేతువుల పరిశీలనకై సభ

మద్రాసు, మార్చి 2 తెలుగుభాష, వాఙ్మయాల మీద పరాయి భాషల ప్రాబల్యాన్ని, యితర భాషలపై తెలుగు భాషకు కలిగిన ప్రాబల్యాన్ని నిర్ణయించి, అనువాద సాహిత్యాన్ని లోపరహితంగా పుష్కలమని తెలుగు భాషా సమితి యాజమాన్యాన ఏర్పడిన సంస్కృతి సమితివారు త్వరలో ఒక మహాసభ జరుపబోతున్నారు ఇంతవరకు వేరువేరు భాషల నుంచి తెలుగులోనికి అనువాదింపబడిన గ్రంథాలను గూర్చి, వాటి ప్రభావం, పలుకుబడిని గూర్చి ఆయా శాఖలలో అరితేరిన వారిచేత వుపన్యాసాలు యిప్పిస్తారు తెలుగులోకి అనువదింపబడినవీ, తెలుగులో నుంచి యితర భాషలలోనికి అనువదింపబడిన గ్రంథాలు సమకూర్చి యీ మహాసభతోపాటు ప్రదర్శిస్తారు

రాయల్ చెరువు ఫిర్కాలో సేవాసంఘ స్థాపన

చిత్తూరు, ఫిబ్రవరి 29 పుత్తూరు తాలూకా రాయల్ చెరువు గ్రామంలో రాజా కుమార స్వామిరాజా, ఎం ఎల్ ఎ గారి యాజమాన్యాన యిటీవల జరిగిన సమావేశంలో యీ ఫిర్కా ప్రజలకు సేవ చేసేందుకు రాయల్ చెరువు ఫిర్కా సేవా సంఘం ఒకటి స్థాపితమైంది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించబడినందుగా కుమార స్వామిరాజాగారిని నాదిరాజు రామమూర్తిగారు కోరారు రాజాగారికి, పుత్తూరు నుంచి వచ్చిన కదిరివేలు మొదలి, దొరస్వామి మొదలియార్ గార్లకు పూలమాలలు వేశారు వయోజన పాఠశాలలు, సహకార సంఘాలు స్థాపించటం వంటి ప్రజోపయోగకరములైన పనులు చేయటం యీ సంఘాశయంగా నాదిరాజు రామమూర్తిగారు చెప్పారు ప్రభుత్వం చేయదలచుకొన్న రోడ్డు పనులు, చెరువుల మరమ్మతులు మొదలైన ప్రజా సమస్యల నివారణ పనులు యీ సంఘంద్వారా జరుపటానికి, అధికారులతో సంప్రతి రైతాంగానికి కావలసినవని యీ సంఘంద్వారా పొందించటానికి ప్రయత్నించ వలసి వున్నదని కూడా చెప్పారు హిందీ పండితుడు టి కన్నయ్య గారి పుపన్యాసానంతరం రాజాగారు ప్రసంగిస్తూ యిట్టి ఆశయంతో సంఘం ఏర్పడినందుకు తమ హర్షాన్ని తెలియచ్చుతూ తమకు వీలైనంతవరకు ప్రభుత్వం ద్వారా సహాయం చేయించగలమని కోమాయిచ్చారు కంపలు జాయిడుగారు పథికులకు, అధ్యక్షునికి కృతజ్ఞతాభివందనాలు చేశారు (స్వ వి)

గుంటూరులో వయోజన పాఠశాలలు

గుంటూరు, మార్చి 1: గుంటూరు పురపాలక సంఘ యాజమాన్యాన 8 వయోజన పాఠశాలలు నెలకొల్పారు

మొదటిది గత 26 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు పాతకోటేటలోని హిందూ బాలురపాఠశాలలో శ్రీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కనకాచార్యుల అంకమ్మగారు ప్రారంభించారు శ్రీ అంకమ్మగారు మాట్లాడుతూ వయోజనులంతా చదువుకొని దేశములో నిరక్షరాస్యతను నిర్మూలించాలని ఉద్బోధించారు

మిగత రెండింటినీ, మునిసిపల్ కమీషనరు శ్రీ యస్ అంకన్నగారు ప్రారంభించారు (స్వ వి)

న్యాయకార్యనిర్వాహక శాఖల విభజన

తిరుపతికి విచారణసంఘం రాక

తిరుపతి, మార్చి 8: మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి పి రాజగోపాలస్వామి యియ్యరి శ్రీ కాజ స్థానిక మేజస్ట్రేటు కోర్టులను దర్శించారు స్థానిక న్యాయవాది సంఘం వారు, అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు కోర్టుకు చందగిరికి బదిలీ చేయకుండా తిరుపతిలోనే ఉంచాలని న్యాయమూర్తికి నివేదించారు కోర్టుకు పరిధియిలోపల వసతి కల్పించడమన్న సమస్యగా ఉన్నట్లు తెలుస్తున్నది కొంచిపోర్టులను యెత్తివేయడము, మరో సబ్ మేజస్ట్రేటు కోర్టు పెటడం యిత్యాది అనేకవిషయాలను గురించి న్యాయమూర్తి రాజగోపాలస్వామి గారు చర్చించారు తనకు నివేదించిన విషయాలను గురించి ఆలోచిస్తానని ఆయన వాగ్దానం చేశారు (స్వ వి)

గిద్దలూరు

స్థానిక మాధ్యమిక పాఠశాల 26 వ వార్షికోత్సవం, ఫిబ్రవరి 29 తేదీన తిరుపతిపల్లారు యస్ వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతన జరుపబడినది ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి సత్యనారాయణగారు వార్షిక నివేదిక చదివిన పిమ్మట అధ్యక్షులు పోటీ పందెములలోను ఆటలలోనూ గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు యిచ్చారు పాఠశాలవసతులు యిబ్బంది కరముగా ఉన్నదని, యీ పాఠశాల ఒక అవరణలో ఊరి బయట ఉండుట ఆవశ్యకమని అధ్యక్షులు తమ ఉపన్యాసంలో సూచించారు బాలబాలికలచే హాస్యనాటకములు, నాటకములు ప్రదర్శింపబడినవి.



ఏనుగ బలము
వాటర్ బరీస్ కాంపౌండ్ తో
దానిని మీరు పొందండి.

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ మార్చి 9-వ తేదీ, ఆదివారము

అర్థరహిత కవిత్వం: ఒక సమర్థన

శ్రీ జ్యోతి స్వరూప్ శాస్త్రానా

సౌందర్యకాంక్ష, అనూయకత్వం, నవ్వులాటలు, ఇవి మనవి, తిక్కన జీవితమంతా హాస్యాస్పదమైన విచిత్రాభినయంగా వున్న దన్నమాట వింటే నియంతృత్వాధికారమేదైనా మండిపడుతుంది, కార్మిక నియంతృత్వం కానివ్వండి, మరో సమష్టి నియంతృత్వం యేదైనా కానివ్వండి ఈ సమష్టి నియంతృత్వాలు జీవితాన్ని సహజ సౌహార్దతితో ఆనందించలేవు అయితే దేవుళ్లయినా కావాలి, లేక పోతే వశించేనాపోవాలి అనిధారాప్రతిం పూనాలి, లేదా అహంయిత్యంగా చావాలి మాతృదేశాన్ని ప్రేమించాలనిండేగాని, యెల్లాయి, ప్రలాయి వగైరా వ్యక్తులతో మనకి పోల్కయం వుండకూడదు ఇక ఒక వ్యక్తిని ప్రేమించుకున్నాం అంటే అదిష్టాయిలో మరోవ్యక్తి కెవర్నీ ప్రేమించకుండా వుండాలి; మానవ జాతిని ప్రేమించుకున్నామంటే అందుకు అవసరమైతే స్నేహితుల సందర్భాన్ని బలిచెట్టటానికి కూడా సిద్ధంగా వుండాలి; జాతిపట్ల వుండే అనురాగం ఇంకని మరిచిపోవాలి మనలో వుండే మానవత్వాన్ని నశింపచేసి పరజాతిని పురుగులక్రింద తీయాలు చేసే యీ ప్రచార కార్యక్రమం, సైకవదశ మంటే ప్రారంభిస్తోంది 'బ్రతిమన్న ప్రేమించు, స్టాలిన్ను ప్రేమించు, భరతమాతను ప్రేమించు, అంతేగాని తుమ్మాయినీ జగ్గాయినీ ప్రేమించకు' ఇవీ ప్రచారాలు

ప్రపంచంలో అన్యాయం వుంది, అందుచేత అతి గంభీరంగా ముఖం బిగించుకుని ప్రపంచంమీద సర్వత్రా ముఖంగా నిరంతర దండయాత్రకు పూనుకోవాలి బ్రతికి వున్నంతకాలం పళ్లు కొరుకుతూ కత్తులు నూరుతూ కూర్చొవాలి జగత్తులో వెకు తోపాటు మంచికూడా కొంత వుందనీ, ప్రపంచమంటే కేవలం పర్వం వెకుతో నిండిన ఒకటో అంతంలేని ఎడారిగాని, మంచితోనిండిన పంట చేనుగాని కాదనీ, మానవులలో మంచి చెడూ రెండూ వుంటాయనీ—ఈ జాపకు అభిప్రాయాల నన్నిటినీ దంపుకోవాలి అన్యాయంమీద పాగించే సర్వత్రా ముఖదండయాత్రలో ఉన్న మంచిని కూడా నిర్మూలించి పారేయ్యాలి, ఎలుకకోసం ఇల్లుచిచ్చుపెట్టుకోవాలి,

అర్థరహిత సాహిత్యసీమ కేవలం ఇంకుకు భిన్నమైంది అది వెలుగు నీడల విచిత్రసంచారం, జీవితంలో పొడి నూపే ఒడిదుడుకులు పనికందుల అనూయకపు నవ్వులపకపకలలో మునిగి తెప్పకలవ లేలుతూవుంటే ఇలాంటినవ్వులు నియంతృత్వాధికారాలలోపనికిరావు, సౌందర్యవస్యాసులు గొడ్డుమాంసంలా

కాల్చటంమాని నేస్తాం, మధు సేవకు వ్యక్తి చెబుతాం, అడవార్ళను చెంత చేరనీకుండా ఘోటకబ్రహ్మచర్యానికి పూనుకుంటాం జీవితంలో వుండే ఇలాంటి చిన్నిచిన్న ఆనందాలన్నిటినీ తంపుకుని, నిర్గంధని రామయణా, పవిత్రతా పరిశోభితమూ అయిన ఒక బ్రహ్మాండమైన 'ఎయిర్ కండిషన్డ్' స్వర్గాన్ని నిర్మించామే అనుకోండి దాని ప్రయోజనమేమిటి అని జనా ప్రశ్న మనిషి పులకిస్తూ మనకు మరిచి జాట్యంచేసి పకపకలాడలేని వాడు తుచ్ఛస్వర్గాలవల్ల ప్రయోజనం యేమిటి? మనం జీవనమరణసంధ్యలో పోరాడుతున్నమాట నిజమే మనలో చాలామంది మోయలేని కొడివి బుజాన వేసుకుని ఈ గానుగ రాళ్లను తిప్పలేక పతనమతిమాతున్నామన్న సంగతికూడా నిజమే కాని, ఈ గానుగరాళ్ళే జీవితమనీ ఈ కాడే మానవుని విధి నిర్ణయమని భ్రమపడటం కేవలం పొరపాటు ప్రపంచంలో అహంయిత్యిపు పెద్దపుర్రూ, దుర్వాంధల నిశాచాలూ అనామా దౌర్జన్యాలతో మనుషుల్ని పీక్కుతిని తోకేశ్యూ వున్నాయి గనక అతి జాగరూకులవై, తూటాలు అమర్చిన పిస్టలు సర్వదా చేతో బుచ్చుకు తిరగాలనటం బాగానే వుంది, ఇంతా ఈ దుర్గమారణ్యానబడి వేటాడిన అనంతరంకూడా, తుపాకి ధ్వనుల తణగుణధ్వనీ మృత్యువూ మనవో మరో ఆనందమేదీ లభించని పక్షంలో, ఈ పిస్టలు పుచ్చుకు తిరగట మెందుకు, పులిని కొట్టిచంపటమో, మనం దానికి ఆహారంకావటమో, ఈరకడం తనం ఎందుకు? మనిషి యెంగుకు జీవిస్తున్నాడు? జీవించటంలో ఏదో కొంత ఆనందంవుంది గనక నే మనం అలాంటి అవకాశం లేకుండా చేసి నప్పుడు యింకా జీవించవలసిన అవసరమేమిటి నవాతినవాదుల ధోరణికంటే, ఈ సమష్టి నియంతృత్వాల ధోరణి మరింత అధ్వాన్నంగా వుంటుంది పిల్లల్లో వచ్చిన బాధేంటంటే అవన్నీ మించిన అతితార్కిక ధోరణి మానవత్వాన్ని మనహాయించి చెడుతెరిగిన ఈ అతితార్కిక ధోరణితో మనిషికి పిచ్చులూ పెరులూ పుట్టుకొస్తయ్ మానవుడు బ్రతికటానికి కొన్ని సమస్యలు చిన్నిచిన్ని ఆనందాలన్నీ తార్కిక జ్ఞానంతో యుక్తాయుక్తములని నిర్ణయించదగినవికావు మనం ఒక మనిషిని మరోమనిషి కంటె యెక్కువగా ప్రేమించుకోం; దానికి కారణమేమిటంటే, యేమిటి సమాధానం? బాగా కష్టపడి అలసిపోయినప్పుడు, కాసేపు స్వేచ్ఛగా కూర్చుని చుట్ట కాలుస్తాం లేదా రెండుజోస్సుల పానీయమేదేనా పుచ్చుకుంటాం ఇవన్నీ యతి క్తాయుక్త పరిజ్ఞానంతో ఆలోచించి చేస్తున్న పనులేనా వాస్తవానికి మానవుడు దుఃఖిగా వుండటానికి అనేక కారణాలు కనుపించుతున్నయ్ గాని సంతోషిగా వుండటానికి కారణాలు నిరూపించలేం నేను కుద్ధ తెలివి తక్కువ వద్దమ్మనేకావచ్చు, కాని సంతోషంగా వుండటానికి ఎలాటి అధ్యంతరమూలేదు క్షూలంగా ఆలోచించితే, జీవితానందానికి సంబంధించిన సమస్త విషయాలూ అర్థరహిత మైనవేనని నా పరమనిశ్చయం జీవితం తార్కికజ్ఞానానికి అతీతమైంది కేవలం తార్కికజ్ఞానాన్ని ఆధారంచేసుకుని బ్రతుకదలిస్తే మానవజాతికి సమష్టిగా ఆత్మహత్య చేసుకోవటం మినహా మరో గమ్యస్థానం కనుపించదు మానవులు బ్రతుకుతున్నారంటే, జీవశాస్త్రపేత్తలు తమశాస్త్ర పరిశోధనలకు సీమకుందేళ్ల నుపయోగించినట్టుగా, మానవ వ్యవస్థానిర్మాణ బాధ్యతను స్వయంగా నెత్తి నేసుకున్న ఇంజనీర్లు తమ పరిశోధనా ప్రయోజనాలకు ప్రయోగ పరికరాలుగా వాడుకోడానికేనా? పిల్లలు రాళ్లుపేని కొట్టడానికి కప్పలు బ్రతుకుతున్నాయనడం ఎలాంటిదో ఇది అలాంటిది పిల్లగాళ్లు సీతాకోకచిలుకల్ని పట్టుకుని, దాన్ని యథాతథంగా కాగితమీద అంటించి ఎంతో ఆనందించుతారు కాని సీతాకోకచిలుక బ్రతుకుతున్నది కేవలం, పిల్లల ఆనందం పరమార్థంగా ఈ హింసాకాండకురికొనటానికికాదు సీతాకోకచిలుక దృష్టినుంచి అలోచించితే, ఈ అత్యాచారం నుంచి తనమతిని కాపాడుకోవటానికి ప్రయత్నించటం ఎంతో అవసరం అలాగే నిరాశావిస్ఫోటనాలలో మునిగిపోకుండా నిలబడి దౌర్జన్యాన్ని రెదుర్కోవలసిందే కాని ఈ నరాల యుద్ధానికి అనంతరం ఎన్నో అమూల్యమైన ఆనందాలను అనుభవించాలనే ఉద్దేశంతోనే మనం రంగంలోకి దిగుతున్నామనే విషయం మరచిపోగూడదు

మానవ జీవితంలోవున్న మహోత్కృష్టమైనదంతా, అత్యంత స్వల్ప విషయాలను అంటిపెట్టుకునివుంది—నవ్వులూ, జాట్యాలూ అనూయకత్వం ఇత్యాదియః ఈ అర్థరహిత ఆనందాలనో నిండివున్న, బాలిక ప్రపంచం, ఏకాస్టికా, మార్కుస్లు నిర్మించే మహా విశ్వాసాలకంటే పదిరెట్లు అర్థయుతమైనదంటాను అంటే ప్రపంచంమీద చిరకీర్తిపుట్టి పదిపాటలుమాని భిక్షులుగా తిరగమని గాదు, చిన్న పిలలు మోస్తరుగా వుండటానికి, మందులూ మాకు ఏరా! జాతిని చేసుకుంటావురా! ఊరంతాతిరిగి తను కడుతున్న గాలిమేడలను, తను కంటున్న తీయని కలలు స్నేహితులకు వర్ణించి చెప్పి వచ్చిన కౌమేశ్వరరావును తిట్టి అడిగింది

కౌముకు విసుగనిపించి ఏమిటి దీ వెర్రిగోల? ఇరవయ్యోపడిలో పడే వరికి పెళ్ళి, పెళ్ళి, పెళ్ళి, పెళ్ళి చేసుకోకపోతే వచ్చిన చిక్కేమిటో! కౌము నిరహంతో అందముందని గుర్తించాడు ఏవస్తువైనా దూరంగా ఉంటే ఆశలు రేకెత్తిస్తూంటే దే ఆనందం ఎంతసుందరమైన వస్తువైనా చేతిలో పడేవరికి దాని ప్రత్యేకతను కోల్పోతుంది ఈవగ్గ వత్యాన్ని గుర్తించిన కౌముకు కొంతకాలం ఆ అమ్మాయిని ఈ అమ్మాయినిగురించి ఆలోచిస్తూ ఆనంద మనుభవించటం ఉత్తమంకాని పెళ్ళిచేసుకోటం మంచిదికాదని అనిపించింది 'అంతకోందరెంగుకమ్మా! నేను బి ఏ ప్యాసయి ఉద్యోగం సంపాదిస్తేగాని పెళ్ళాడేను' అన్నాడు తింగా చెప్పేశాడు

తిట్టినమనుకష్టపడింది తోజా ఇలాగే అంటాడు ఒక్కగానొక్క కొడుకుకాను అతనికి వివాహంచేసి కొడుకూ కోడలూ కలిసిమెలిసి ఉంటూంటేచూసి మురిసిపోదామనుకుంది కాని తినపదార్థాలం అనుకూలంగా లేదు ఎలాగైనా ఒప్పించ వలసిన బాధ్యత ఆమె మీదుంది

నవు పరీక్ష పాసవకపోతే పెళా? నవ్వుతుందనా భయపడుతున్నావు పరిహాయనా! నువ్వు పాసవకపోవటమేమిట్రా? రత్రిబగళ్లు కష్టపడి చదివావు టేబుల్ త్రాగి మరీచదివావు మీన్న ఉంటే నాకేబాధ లేకపోయేదిరా కాని నారాతి ఎవరంచేస్తారు? బి ఏ చదువుకున్న వాడికి ఉద్యోగం దొరక్క పోవడమేమిటిరా? చూడు ఆదంద్రయ్యకొడుక్కి ఇంటర్ పాసవటంతోనే రెండువందల ఉద్యోగం దొరికింది. బి ఏ చదివిన నీకెందుకు దొరకదు? అకారణంగా దిగులు పడతానెందుకు?

ఈసమాధానం కౌముకు తృప్తికలిగించలేదు

చంద్రయ్య జమీందారు పైగామంత్రిగారికి స్నేహితుడు మరి వేనో? బాధతో ప్రశ్నించాడుకౌము. అదృష్టముంటే అదే వస్తుంది ఇంకో జాతిని చేసుకోవూ! కొంత సద్బలేదన్నావు పోనీ నవల్ల గాఉంటుంది కనక వద్దన్నావు మరి జాతికేం? రత్నం లాటి పిల్ల అప్సరస లా గుంటుంది మంచి మర్యాదస్తుల కుటుంబం ఎల్ల చాలా మంచిది కట్నంఏమీ యివ్వలేక పోయినా సలక్షణమైన కుటుంబంలో సంబంధమే చాలా

చివరిమాట కౌముకు ఆనందాన్నీ, ఆశ్చర్యాన్ని కలిగించింది కట్నాలు పుచ్చుకోకుండా పెళ్ళి జరగట మేమిటి? వధూవరులు కిష్టం లేక పోయినా కట్నం కోసమని ఎన్ని పెళ్లిళ్లు జరగటం లేదు? కౌము, తల్లితో కట్నాలు పుచ్చుకోకూడదని జాదించలేదే! తల్లికి బుద్ధిచెప్పలేదే! తన సంస్కరణాభిలాష మనంతా విభరింద లేదే! అయినా తల్లి గుర్తించింది ఎదుటి కుటుంబాలుపడే అవస్థను గుర్తించి జాలిపడేకన్నా ఆమెలో వుంది అభివృద్ధికి రాదలచిన కుటుంబాలు గుణగణాల కధికంగా తావిస్తాయి తల్లి హృదయం అతనికి వచ్చింది తల్లి బాధతో అన్న మాటలు విన్న తరువాత ఇక మొండి చేయటం భావ్యంగాదని పించింది ఏ జాడో ఒకవాడు సంసార సాగరంలో కాలు పెట్టవలసిందేగా! తిప్పించుకు పోదామనుకుంటే లోకం చాలా విరుదులంట గడుతుంది

ఇక తమ్ము అన్నాడు కౌము తలి

లూ రాచ మీపాలు ఉండిపోయేట్టు చేసుకుని చేతులమీదా కాళ్లమీదా బుజ్జిగాళ్లలా పాకాడనుకోగాదు శైశవ ప్రపంచంలోవుండే సౌందర్య అనూయకత్వాలను తంపుకోగూడదనటాను.

మనకున్న సమస్య అల్లా ఒక్కటే-మానవులుగా బ్రతికగలగటం—అర్థరహిత సాహిత్యం ఇదే సందేశాన్ని అందజేస్తున్నది ఉన్నదురదృష్టమల్లా ఏవిటంటే ఈ సాహిత్యం బహుళంగా ఉత్పన్నం కావటంలేదు

జీవితంలోనూ, వాఙ్మయంలోనూ కూడా, అసభ్యతను, కుళ్లునుపమర్థించటానికి, అనితోక్తంతతో పూనుకుని ఎన్నో మహాసిద్ధాంతాలు తయారు చేస్తున్నారు దొంగలుబు, పవ్యాసులు, వేదాంతులు, మొండివాణీ జీవితిపు నవబత్ భావా బళ్లమీదయెక్కి అధికార సిద్ధాంతాల బాజాలు బజాయిస్తున్నారు పిరిపిరి సిద్ధాంతాలు, అదర్శాలు, అబద్ధాలు జనానికి నచ్చ చెప్పటానికి, పారవశ్యం, కళలూ, వేదాంతాలు నిచ్చలనిడిగా వాడిబడుతున్నయ్ హత్యచేయటం గొరవనీయమైన విషయంగా సమర్థించబడుతోంది ఈబాజాభజంత్రీల హంగామా యాపత్తూ మానవోద్ధరణపేర పాసుతోంది ఈ సందర్భగోళంలో చెవులు తడికెలుగట్టి మతిచెడకుండా వుండాలంటే జాపు ఒకటి రెండు పంక్తుల అర్థరహితకవిత అవసరం!

"స్టీట్స్మన్"

వెలుగు: చీకటి

శ్రీ ఆర్. యం. చిదంబరం

హృదయ ముప్పొంగింది

పెళ్ళి మహా వైభవంగా జరిగింది సుహాసా నందం కలిగింది కౌముకు పెళ్ళిని యిరగా చూపి ఒకా శోక సముద్రంలో పడద్రోస్తు న్నా నన్న విషయం కౌముకు జ్ఞప్తి రాలేదు పెళ్ళి పీటలమీద కూర్చున్న స్వరూపు జానకి ముందర పడవాన్ని తిలకిస్తూ కాలం గడిపాడు. పురోహితుడు పది పాట్లు తిట్టిపిలిచి స్వృహ కలిగించవలసిన చ్చింది పురోహితుడెందుకో నవ్వుకున్నాడు

పెళ్ళి కూతురు గది లో ఒక మూల తలవంచుకుని నిలబడుతుంది తిలయిత్తటానికైనా ధైర్యంలేని స్థితిలో ఉంటాడు కౌము కుర్చీలో కూర్చుని తదేక ధ్యానంతో ఆమె కేసే చూస్తున్నాడు ఆమె ముఖభంగిమలను నిలువుటద్దంలో పరికిస్తున్నాడు ఆ విషయాన్ని గమనించిన పెళ్ళికూతురింకా తలవంచింది ఎంతసేపీ మూగసంభాషణ? అసలు ఈ కాలంలో ఇంత సిగ్గుపడే పెళ్ళికూతు రెవరున్నారు? ఆమే ముందుమాట్లాడాలి తాను మాట్లాడకూడదను కున్నాడు కౌము. ఆమె పైకి సిగ్గుతో కనబడుతున్నా లోపల ఆనందోత్సాహం కలుగుతున్నాయి

కౌము లేచాడు ఆమె దగ్గరకు వెళ్ళాడు జానకి! అని పిలిచాడు ఉద్గద్గస్వరంతో ఆమె నవ్వుకుంది అతని యెదలో ఆనందం తాండవించి అతిని స్వర్గానికి కొనిపోయింది జీవితాంతంవరకూ మనిద్దరూ కలిసుండాలనే కాదు మనం మరచిపోయా జానకి ఇలాగే సిగ్గుపడుతూ ఉంటావా? అని అడిగాడు కౌము దానికి కూడా ఆమె చిరునవ్వే సమాధానం

'ఆనందం' అనే దనుభవిస్తున్నాడు కౌము ఎదలో ఒకవైపున ఏదోభారం కనిపిస్తోంది అదిభయం! భవిష్యత్ను గూర్చిన భయం!

కౌమేశ్వరరావు! రిజల్టు పడ్డాయి పోయిమూడోయ్ మిత్రుడు రమణ వచ్చి సమాచారం అందిచ్చిపోయాడు.

కౌము సేమనుకు పరుగెత్తాడు అప్పటికే పేపర్లన్నీ అమ్ముడుపోయాయి ఒక పెద్దమనిషి దగ్గర పేపరడిగి తీసుకున్నాడు తన నెంబరుకోసం వెదకాడు తన నెంబరుంది! కాని ఫస్టుక్లాసులో లేదు సెకండుక్లాసులో లేదు థర్డుక్లాసులో ఉంది! అతనిలో అశాంతి ప్రబలింది కనీసం సెకండు క్లాసయినా వస్తుందని అశించాడు భ్రమ అయింది ఇంటిముఖం పట్టాడు జానకి ఆత్రంతో అతనికోసం ఎదురుచూస్తోంది

పరీక్ష ఏమయింది? కొంపెగా నవ్వుతూ ప్రశ్నించింది ఆ నవ్వుతిన్ని పరిహసించినట్లనిపించింది. అతని అళ్ళి మూసం దెబ్బతిన్నది

ఏదో ప్యాసయాను అన్నాడు

ఎక్కాడు?

మూడోక్లాసు

అందుకే గాబోలు మహావిచారంగా ఉన్నాడు పోనిద్దురూ! ఎన్నిచదువులు చదివితే మాత్రం ఏం లాభం? మీరు కష్టపడి చదివారు అనించిందికాదు దాని కవకరంచేస్తారు? అదృష్టముంటే మంచి ఉద్యోగం వస్తుంది. జానకి నవ్వుతూనే అంది తనమీద తిప్పన్నా మరొకరి మీద వేసింది తనకుశాంతి కౌతాలని బాంధించింది ఆ మెసమాధానం అతని కాశ్చర్యం కలిగించింది అతనిమిత్రుని కొక వనవాసి కీపరాలైన భార్య ఉంది అతనికి సెకండు క్లాసుకన్నా అయితే మీరు చదువులో దద్దమ్మేనన్నమాట అన్నదట. ప్రేమలోనూగౌరవంలోనూ ఆమె అమాట అనలేదు. హేళనతోను, అసహ్యంతోనుఅన్నది అమాటలో మిత్రునికి తలకొట్టి నట్లయిందట జానకి అరితిగా సంచరింపనందు కతని కనుతాపం కలిగింది

ముందున్నదిముప్పల్ పండుగ కష్టించి ఆనందమనుభవించిన కాలం వచ్చింది జీవితంలో బాల్యదశే ఉత్తమమైన దను కొన్నాడు కౌము బాల్యదశను వసంతి ఋతువుతోను, యౌవనదశను గ్రీష్మ ఋతువుతోను పోల్చుకొన అంగ్లకవి అతనికుద్యోగం లభిస్తుందన్న ఆశలేదు తనతో పాటు బి ఏ ప్యాసయిన అరవైమందికి ఉద్యోగా లెక్కడి నుండివస్తాయి? ఇంజనీరింగన్నా చదివి ఉండవలసింది బి ఏ చదివిన వాడికెత్తిమీద గుమస్తా ఉద్యోగం వ్రాసిపెట్టింది గాబోలు!

తిరిగాడు కాళ్ళరిగేటట్టు తిరిగాడు ఉద్యోగాలకోసం తిరిగాడు రెండుమూడు పోస్టులు ఖాళీగా ఉంటే తనకు ఒకటేనా లభిస్తుందని ఆశించాడు కాని కులతత్వాలు ఆకు వాతిమతిభేదాలు పక్షపాతాలు పంచిపెట్టి కోసం ప్రాణాలను సహితం బలియిచ్చే ఈ దేశంలో పుట్టిన కౌముకు ఖాళీయైన ఆ ఉద్యోగాలు కూడా దొరకలేదు

అగ్రాసుంలో వున్న శేక్ మాత్రం కౌముమీద కరుణకనబర్చాడు ఉద్యోగమిప్పానన్నాడు కాని అందైన రూపాయల తీతీ ఇప్పానన్నాడు ఏత్రోజు కనిపించనప్పుడు ఆ ఉద్యోగమే మహాభాగ్యమయింది

చెరిగిన జుట్టుతో ఇలు చేరుకున్నాడు కౌము రోజూ వచ్చే సరుధాన మే వస్తుందని ఆశించింది జానకి కాని అతని ముఖంలో ఏదో ఆనందరేఖ వాట్యంచేసోంది కొద్దిగా ఆశ జనించింది ఉద్యోగం దొరికింది శేక్ దగ్గర గుమాస్తా ఉద్యోగం. నెలకు 60 రూ జీతం అన్నాడు కౌము అతని బాధను గుర్తించింది జానకి

'ఏదోఒకటండి అనవసరంగా జీతం తక్కువని బాధ పడకండి ఖర్చులు తగ్గించుకుంటే అదే సరిపోతుంది అదృష్టముంటే ఇంకొకటి చిక్కి లభిస్తుంది. ఆడంబరంగా తిరగుమా నెట్టు వీళ్ళుల ఖర్చుచేసే వారికి ఘనశాంతి ఉంటుంది దని నేను నమ్మను' ఎంతో చక్కగా పిదార్చింది లాకి ఏ ఆడదన్నా ఇంగంటుందా? అందులోనూ పెళ్ళయిన క్రొత్తలో కి తనకు అదికావలి ఇది కొనాలిఅని గోల పెడుతుంది కౌము చెవిలో అమృతవర్షం కురిసినట్టయింది

ఉద్యోగంలో చేరాడు పనిచాలా ఎక్కువగా ఉంది అయినా యావ్వనంలో పనంగా కలిగే ఉత్సాహంతో 'జానకికోసం' అనుకుని పని చేస్తున్నాడు ముప్పైరోజులు గడచి కష్టించి అర్జన రూపాయలు తెస్తాడు. దానితో ముగ్గురి జీవితాలు గడుస్తున్నాయి ఎకరమా దీనికి రెండోదీనికి తోడవుతున్నాయి ఈకాస్త ఆధారం లాగే నూతన దంపతుల ఆశిర దరపూరితమైన జీవితం గడుస్తోంది

కాలచక్రం గిరగిర తిరుగుతోంది కౌము అలాగే ఉన్నాడు జానకి అలాగే ఉంది లోకం మారదోయింది తనతో చదువుకున్న రమణ పై అంతస్తులో ఉన్నాడు, తన మిత్రుడు గిరీశం పై మెట్టులో ఉన్నాడు అతని అసమర్థతతో గీతోఏమో మరి అతనలాగే ఉన్నాడు కౌము కుటుంబంలో నూతన వ్యక్తి ప్రవేశించాడు ముగ్ధరనుభవించేది నలుగురికి పర్వ వలసి వచ్చింది 'హోర్ లిక్స్' బిస్కట్లూ ఇవి జీవితాన్నంతా మింగేస్తున్నాయి

జానకి కూడా ఆశాతో స్థంగా ఉంది, ముందిప్పుడ్డా వుగ్గు టేచిలో చిల్లి గవ్వకూడా లేదు లోలోపల బాధపడుతూనే కాలం గడుపుతున్నాడు 'కౌము అసమర్థుడు' అంటుంది లోకం అతని అసమర్థతను రుజువుచేయుటంటే తెల్లమొహం వేస్తుంది, ఋజువులేని తీర్పులకు మాత్రం తియారవుతుంది

తల్లి జీవితంకూడా ఆఖరి పడిలో పడింది కొడుకు పడుతున్న కష్టాలను చూచి కుమిలిపోయింది జానితో ఆరోగ్యం మరి క్షీణించిపోయింది కాని ఏమాచేసే స్థితిలోలేదు

